స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 11 13-3-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-


స్మైల్ సూపర్ స్పెషాలిటీ
ఈ కార్డు ద్వారా జీవితాంతం కుటుంబసభ్యుల (నలుగురు) ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చులో 30% రాయితీ.
ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు రిటైర్డ్ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సదుపాయం.
SMILE
30% రాయితీ
కేవలం రూ. 200/-
0861-2330949, 2344693

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
డా॥ అలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

## ఇంత చాణుక్యం ఎప్పుడు నేర్చారు!

ఆర్య చాణక్యుడు, మహా మంత్రి తిమ్మరుసు ఎట్లా వుంటారో మనకు తెలియదు. వారి రాజకీయ ఎత్తులు, జిత్తులు ఎటువంటివో పుస్తకాలలో చదవడం తప్ప మనకు అనుభవం లేదు. కానీ వీరిద్దరూ ఇప్పుడు బ్రతికి వస్తే, ముఖ్యమంత్రి సలహాదారు కెవిపి రామచంద్రరావు రాజకీయం తీరు చూసి సిగ్గుపడతారనడం నిజం. రాజకీయంలో ఇన్ని విద్యలున్నాయా అని ఆశ్చర్యపోవడం తథ్యం.

రామచంద్రరావు మహామేధావి అన్న సంగతి కాంగ్రెస్ వాదులందరికీ తెలుసు. పేరుకు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అయినా, ప్రభుత్వాన్ని పార్టీని ఈ ఐదేళ్లపాటు నడిపింది రామచంద్రరావే. శివాజ్ఞ లేకుండా చీమ కుదుతుందో లేదో మనకు తెలియదు కానీ, కెవిపి ప్రమేయం లేకుండా రాష్ట్రంలో చింతాకు కూడా కదలదు. ఎమ్మెల్యేల బాగోగులు, సీనియర్ల అలకలు, అధిష్టాన దేవతల అవసరాలు, ఐఎఎస్ అధికారుల బదలీలు, జలయజ్ఞం కాం

**వైఎస్ ప్రభ వెలుగొందేలా చేసిన కెవిపి ఎత్తుగడలు!**

ట్రాక్టర్ల ముడుపులు, ఎస్ఇజడ్ భూకేటాయింపులు, వాటిలో వాటాలు, మంత్రుల కదలికలపై నిఘాలు, ఉప ఎన్నికల వ్యూహాలు, ప్రతిపక్షాల మీద దాడులు, ప్రభుత్వ పథకాల ప్రచారాలు, టివి ప్రకటనలు, పాత్రికేయులకు ప్రలోభాలు... అదీ ఇదీ అని ఏమివుంది, మొత్తం ప్రభుత్వ వ్యవహారాలన్నీ చక్కబెట్టింది ఆయనే. ఏ సమస్యనైనా కెవిపికి వదలి, పూర్తి భరోసాతో రాత్రి ఎనిమిదింటికల్లా నిద్రపోవడం ముఖ్యమంత్రికి అలవాటు. కెవిపి ఇంట్లో మాత్రం అర్ధరాత్రి దాటి రెండు మూడు గంటల వరకు దీపాలు వెలుగుతూనే వుంటాయి.

ఇప్పటి వరకు జరిగిందంతా ఒక ఎత్తు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల పంపకం దగ్గర నుంచి, ప్రచారం కోసం పాటలు వ్రాయించడం వరకు జరుగుతున్నది ఒక ఎత్తు. టిక్కెట్ల పంపకం మొత్తం కెవిపి కను

కొరవ 14వ పేజీలో

## జనార్ధన్‌రెడ్డిది మహార్జాతకం!

సింహానికి వయస్సెంత పైనపడినా గడ్డి తినదని సామెత. రాజకీయాలలో గత నలభై ఏళ్లుగా సింహం వలె వెలుగొందుతున్న నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ఈ అపర వయస్సులో కూడా తనది మహర్జాతకమని రుజువు చేసుకొన్నాడు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆయన్ను పిలిచి, రాజ్యసభ సభ్యత్వం కానుకగా ఇచ్చారు. 12తేది ఉదయం నుంచి ఢిల్లీలో అత్యంత వేగంగా జరిగిన రాజకీయ మార్పులో ఈ అసాధ్యం సుసాధ్యమైంది. తెలుగుదేశం నుంచి ప్రజారాజ్యంలోకి ఫిరాయించిన సి.రామచంద్రయ్య తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయడంతో ఏర్పడిన ఖాళీని ఆయనతో భర్తీ చేశారు. 2010 జూన్ వరకు ఈ పదవి కొనసాగుతుంది. అంటే 14 నెలలపాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతాడన్న మాట జనార్ధన రెడ్డి.



ఈ స్థానం కోసం దక్కన్‌క్రానికల్ అధినేత టి.వెంకట్రామ్‌రెడ్డి విశ్వప్రయ

కొరవ 14వ పేజీలో

చెన్నై... నేటి నుండి గ్లోబల్ సిటి.



డా॥ కంచర్ల రవీంద్రనాధ్
FRCS (Glexo) FRCS (London)
Chairman & Managing Director
Global Hospitals Group

మన నెల్లూరీయులు, ఎ.ఎస్.పేట మండలం, చిరమన గ్రామవాస్తవ్యులు కీ॥శే॥ కంచర్ల శేషయ్య నాయుడు గారి కుమారులు, సుప్రసిద్ధ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కంచర్ల రవీంద్రనాధ్ గారి నేతృత్వంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అధునాతన వైద్య సౌకర్యములతో నెల్లూరీయులకు అత్యంత చేరువలో చెన్నై మహానగరము నందు జరుగు "గ్లోబల్ హాస్పిటల్ & హెల్త్‌సిటి" ప్రారంభోత్సవమునకు మీ అందరికీ మా హృదయపూర్వక ఆహ్వానం.

తేది : 15-03-2009, ఆదివారం
సమయం : సా॥ 6-01 ని॥లకు

ప్రారంభకులు : మాన్యశ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలా
గౌరవనీయ గవర్నర్, తమిళనాడు.

Emergency Number
24 24 24 24



Global
Hospitals & Health City
Because life is precious

Global Hospitals and Health City
(Formerly TamilNadu & Sankara Hospitals)
#439, Cheran Nagar, Perumbakkam,
Chennai-600100. Tamil Nadu, India.
Ph : +91 44 2277 7000 / 2277 7777
Fax : +91 44 2277 7100 www.globalhealthcity.net
వివరములకు :
గ్లోబల్ హాస్పిటల్స్ & హెల్త్ సిటీ, చెన్నై సమాచార కేంద్రం
పొగతోట, నెల్లూరు. ఫోన్ : 0861-3209990, సెల్ : 93999 99990



Chennai | Hyderabad | Bangalore | Mumbai | Kolkata | Bhubaneswar
గ్లోబల్ హాస్పిటల్స్ & హెల్త్ సిటీ త్వరలో ముంబాయి, కోల్‌కతా, భువనేశ్వర్‌లలో ప్రారంభం.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన!

ముత్తుకూరు మండలం పిడతాపోలూరులో ఎన్నికల నిబంధనలకు తూట్లు పొడిచారు. ఎమ్మెల్యే ప్రారంభించకపోయినా ఆయన చేతుల మీదుగా ప్రారంభం జరిగినట్లు శిలాఫలకాలను తయారుచేసి ఏర్పాటు చేయడం వివాదాస్పదమైంది. గత నెలలో

### ముత్తుకూరులో రాత్రికి రాత్రే శిలాఫలకాలు

ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పల్లెపాడు దిన్నె దుత్తపాడు గ్రామాల్లో సిమెంట్ రోడ్లను ప్రారంభించినట్లు ఈ శిలాఫలకాలను ఏర్పాటు చేయడం గమనార్హం. రాత్రికి రాత్రి ఆగమేఘాల మీద వీటిని ఏర్పాటు చేయడంపై దేశం నేతలు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఎప్పుడో ప్రారంభం జరిగిన రోడ్లకు ఇంత హడావిడిగా ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఏర్పాటు చేయడం, అందులోనూ ఎమ్మెల్యే

తొరవ 14వ పేజీలో



చెన్నైలోని ఆల్‌ఇండియా తెలుగు ఫెడరేషన్ నేతృత్వంలో నెల్లూరీయుడు అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన చివుకుల ఉపేంద్రను సన్మానిస్తున్న సౌత్‌ఇండియన్ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కాట్రగడ్డ ప్రసాద్. ప్రక్కన డాక్టర్ సిఎంకె.రెడ్డి, ఎమ్వీ నారాయణ గుప్త.

# అభయహస్తంపై అధికారుల నిలదీత!

ఎన్నికల కోడ్ అమలులో వున్నప్పటికీ గ్రామాల్లో అధికారులు అభయహస్తం పథకాన్ని ప్రచారం చేస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపించారు. చిల్లకూరు మండలంలోని సంఘమిత్ర కార్యాలయానికి వెళ్లిన టిడిపి నేతలు సంఘమిత్ర కార్యాలయంలోనికి చొచ్చు

### చిల్లకూరులో తెలుగుతమ్ముళ్ల నిరసన

కొనిపోయి అక్కడ నాలుగు గోతాలలో వున్న అభయహస్తం కరపత్రాలను బయట పారేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పాశం సునీల్ అధికారుల తీరుపై విరుచుకపడ్డారు. అధికారులు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారని, గూడూరు ఆర్డీఓ కార్యాలయంలో హడావిడిగా తీరప్రాంతాలలోని భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం

తొరవ 14వ పేజీలో

# వెంకటగిరిలో రాజ్యలక్ష్మమ్మ ప్రచారం!

ఎన్నికలు దగ్గర పడడంతో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు, బరిలో నిలవాలన్న ఆశ వుండేవారు ప్రచారాన్ని కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఎవరికి వారు ప్రజలను కలుసుకొని ముమ్మరంగా ప్రచారం చేసుకొంటున్నారు. స్త్రీ, శిశుసంక్షేమ శాఖా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ వెంకటగిరిలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మొదటగా వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం వెలంపాళెం, బందెలదొడ్డి వీధి, పోలేరమ్మవీధి, బస్టాండు సెంటర్లలో మహిళలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. మహిళల అభి

### అభివృద్ధి చేశాను ఓటివ్వండి!

వృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ఉపాధి పథకాల గురించి వివరించిన ఆమె నియోజకవర్గ అభివృద్ధికి తానుచేసిన పనులను వివరించారు. మరింతగా అభివృద్ధి జరగాలంటే తనను, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేలా మహిళల వద్ద నుంచి మంత్రి హామీ తీసుకొన్నారు. అనంతరం మంత్రి కార్యకర్తలతో ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచారపర్వంపై చర్చించారు. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త తమకు తాము అభ్యర్థులుగా భావించుకొని ప్రచారం చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికీ ప్రయోజనం చేకూరిందని ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్తలు వివరించి చెప్పాలని కోరారు.



కోవూరులో గర్భవతులకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నేతృత్వంలో సీమంతం నిర్వహిస్తున్న సిడిపిఓ శారదాకుమారి.



నెల్లూరు నగరం లేదా రూరల్ స్థానాన్ని బిసిలకు కేటాయించాలని బాలకృష్ణకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆ పార్టీ కార్పొరేటర్లు విరవు లలితారామ్, అంచెలవాణి, ఓంప్రకాష్, కిన్నెర ప్రసాద్.

# పోలేరమ్మ ఆశీర్వాదం తీసుకొన్న బీద!

అల్లూరు నియోజకవర్గం పునర్విభజన ఫలితంగా కావలి నియోజకవర్గంలో కలవడం తెలిసిందే. దీంతో ఇప్పటి నుంచే కావలి బరిలో నిలబడే వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరికి వారు ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరనేదానిపై ఇంకా సందేహం వీడని నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ, దాని మిత్రపక్షాలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. ఈ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా బీదా మస్తాన్‌రావు పేరు ఖరారు కావడంతో ప్రచారపర్వంలో ఆయన ముందంజలో వున్నారు. నెల్లూరు పార్లమెంటు స్థానా

### అల్లూరులో వంటేరుతో కలసి ప్రచారం

నికి పోటీ చేయనున్న వంటేరు వేణుగోపాలరెడ్డితో కలసి మస్తాన్‌రావు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. 6వ తేది అల్లూరులో గ్రామదేవత పోలేరమ్మ ఆశీర్వాదం తీసుకొన్న అనంతరం పీరిరుపురు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో కార్యకర్తల పరిచయ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించే బాధ్యతను కార్య

తొరవ 14వ పేజీలో

# కోవూరులో రౌడీరాజకీయం!

కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి రౌడీలను పెంచి పోషిస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరోపించారు. విడవలూరు మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. తాను, తన తండ్రి శ్రీనివాసులురెడ్డి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ఉన్నంత కాలం ఎలాంటి అరాచకాలు లేవన్నారు. ఎంతో ప్రశాంతమైన కోవూరు నియోజకవర్గాన్ని అల్లరి మూకలమయం చేసిన ఘనత పోలంరెడ్డిదేనని విమర్శించారు. నార్తురాజుపాళెంలోని రౌడీలు తలమంచి గ్రామానికి వెళ్లి దాడిచేసి వస్తున్నా

### విడవలూరులో ప్రసన్న ఆరోపణ

పట్టించుకొన్నవారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు. విడవలూరు గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భారీగా అవినీతి చోటు చేసుకొందని ఆరోపించారు. నార్తురాజుపాళెం, ముదివర్తి గ్రామాలకు ఎన్నికలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులను కోరనున్నట్లు చెప్పారు. వీధివీధిన ప్రచారం నిర్వహించిన ప్రసన్న ఎన్నికలలో విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు.



నెల్లూరు ఎసి స్టేడియంలో రత్నం విద్యాసంస్థల నేతృత్వంలో జరిగిన సైన్స్‌ఫేర్‌లో తాము తయారుచేసిన నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు.

# సింహపురిలో బాలకృష్ణకు బ్రహ్మరథం!

## సంస్కృతికే సంస్కృతి నేర్పినవారు నెల్లూరీయులని పొగిడిన బాలకృష్ణ



చెన్నై విమానాశ్రయంలో బాలకృష్ణకు స్వాగతం పలుకుతున్న కురుగొండ్ల రామకృష్ణ.

తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేస్తూ సినీ నటుడు బాలకృష్ణ నిర్వహిస్తున్న రోడ్‌షోలు జిల్లాలో విజయవంతమయ్యాయనే చెప్పొచ్చు. 8, 9, 10, 11 తేదీల్లో ఆయన సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, సర్వేపల్లి, నెల్లూరు, కోవూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలోని ముఖ్య గ్రామాలను చుట్టేశారు. వాస్తవంగా చెప్పుకోవాలంటే వెంకటాచలం, నెల్లూరు నగరంలో మినహా మిగతా ప్రాంతాల్లో బాలకృష్ణను చూడను జనం ఎగబడ్డారు. జనంలో ఉత్సాహం చూసి బాలకృష్ణ కూడా ఉల్లాసంగా కనిపించారు. ఎక్కడా ఆయన ముఖంలో విసుగనేది కానరాలేదు. ఉదయం పది గంటలకు చైతన్య రథం ఎక్కితే మధ్యాహ్న భోజనానికి అరగంట మాత్రమే విరామం ఇచ్చేవారు. రాత్రి పది గంటల వరకు నిలబడే వుండినారాయన.

### ముందుగానే పన్నంగాడుకు బాలయ్య!

పర్యటన కార్యక్రమం ప్రకారం బాలకృష్ణ 8వ తేది ఉదయం 10.30 గంటలకు తడ సరిహద్దు గ్రామం పన్నంగాడుకు చేరుకోవాలి. కానీ ఆయన శుభముహూర్తమని 7.10 నిముషాలకు చెన్నైలో బయలుదేరి 8.10 ప్రాంతంలో పన్నంగాడుకు చేరుకొన్నారు. అక్కడ నిప్పో ఓబుల్‌రెడ్డి కట్టించిన ఆంజనేయస్వామి దేవస్థానంలోకి వెళ్లి ఆయన పూజారులను ప్రత్యేక పూజ చేయమన్నారు. 35 నిమిషాలు పూజలో పాల్గొన్న ఆయన పూజారులకు చెరి ఐదు రూపాయలు పళ్లెంలో దక్షిణగా వేశారు. ప్రక్కనే వున్న వెంకటగిరి పార్టీ నేత కురుగొండ్ల రామకృష్ణ 500 రూపాయలు నోటును పూజారులకు ఇవ్వడంతో వారి ముఖాల్లో ఆనందం తాండవించింది.



సూళ్లూరుపేట పురవీధుల్లో బాలకృష్ణ.

### ఎల్లారుకు వణక్కం!

10.20 ప్రాంతంలో పన్నంగాడు నుంచి బయలుదేరిన బాలకృష్ణ 10.55 ప్రాంతంలో తడ బస్టాండ్‌కు చేరుకొన్నాడు. ఎల్లారుకు వణక్కం అంటూ తమిళంలో ప్రసంగం మొదలు పెట్టారు. సంస్కృతికే సంస్కృతి నేర్పిన నెల్లూరు జిల్లాకు రావడం ఆనందకరంగా వుందన్నారు. ఈ ప్రాంతీయుడు దివంగత జాలర్ల నేత బొమ్మన్ సుందరయ్య పేరు ప్రస్తావించి, ఆయనను పార్టీ రాష్ట్ర కార్యదర్శిని చేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తడలో ఆయన విగ్రహాన్ని పెడతామన్నారు. పులికాట్ సరస్సు అభివృద్ధితోపాటు మత్స్యకారుల కోరికలన్నీ తీర్చుతామనగానే ఈ సభకు పెద్ద సంఖ్యలో విచ్చేసిన మత్స్యకారుల్లో మంచి స్పందన కనిపించింది.

### పరుగెత్తిన పశువుల కాపరులు

11.25 ప్రాంతంలో తడలో రోడ్‌షో ముగించిన బాలకృష్ణ చైతన్యరథంలో సూళ్లూరుపేట వైపు సాగుతుండగా బోడిలింగాలపాడు, మాంబట్టు, కొండూరు, రత్నంపురం గ్రామాల వద్ద మహిళలు ఎదురేగి హారతులిచ్చారు. పొలాల్లో పశువులు మేపుకొంటున్న కాపరులు ఆయన్ను చూడను జాతీయ రహదారి మీదకు పరుగెత్తుకొచ్చారు.



గూడూరు క్లాక్ టవర్ సెంటర్‌లో బాలకృష్ణ రోడ్‌షోకు హాజరైన జనం.

### వేనాటి చెప్పినట్లు విన్న బాలయ్య!

సూళ్లూరుపేట చెంగాళమ్మ గుడిలోకి వెళ్లి పూజలు చేసి బయటకు వచ్చిన బాలకృష్ణ అక్కడ నుంచి ఆ పార్టీ సీనియర్ నేత వేనాటి చంద్రారెడ్డి చెప్పినట్లు ప్రతి పని చేశారు. ఒకటిన్నర గంటపాటు సూళ్లూరుపేటలో మంచి ఎండలో వీధి వీధిని ఆయన కోరిక మేరకు తిరిగారు. గ్రామంలోని మహిళలు తమ ఇళ్లపైనుంచి పూలజల్లు కురిపించడంతో బాలయ్య పులకించిపోయాడు.

### వెంకటగిరి చేరను మూడున్నరగంటలు!

నాయుడుపేట బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన రోడ్‌షోలో మాట్లాడిన బాలకృష్ణ కేవలం 30 కిలోమీటర్ల దూరంలో వున్న వెంకటగిరి చేరను మూడున్నర గంటల సమయం పట్టింది. తిమ్మాజీ కండ్రిగ, మేనకూరు, భైరవరం, మేల్చూరు గ్రామాల వద్ద ఆయనకు ఘన స్వాగతం లభించింది. పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు గుమిగూడడంతో ఆయన ముందుకు కదలలేకపోయారు. వెంకటగిరి టిక్కెట్‌కు ఆశిస్తున్న 8 మంది ఆశావహులు తమ అనుచరగణంతో మేల్చూరులో మొహరించి సన్మానాలకు మళ్లకోవడంతో వీరిని తప్పించుకోను బాలయ్యకు కష్టంగా మారింది.

### వెంకటగిరిలో జనమే జనం!

వెంకటగిరి అడ్డరోడ్డు సెంటర్ నుంచి బాలకృష్ణ రాత్రి విడిదిచేసిన రాజభవనం చేరను 1.25 గంటలు పట్టింది. పది గంటల ప్రాంతంలో స్టేట్ బ్యాంక్ సెంటర్‌కు చేరుకొన్న బాలకృష్ణ తన చైతన్యరథం లైట్లు ఆపేసి జనానికి అభివాదం చేస్తూ రాజభవనానికి 10.15 చేరుకొన్నారు. వెంకటగిరి రాజభవనంలో బాలకృష్ణ విడిది చేసిన గది మినహా చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ గబ్బిలాలు ఎగురుతూ కనిపించాయి. బాలకృష్ణ బసచేసిన చుట్టుప్రక్కల గదులకు రాజాలు సున్నం వేయించారు. 10.20 ప్రాంతంలో గదిలోనికి వెళ్లిన బాలకృష్ణ మరుసటిరోజు ఉదయం 7 గంటల తర్వాతే బయటకు వచ్చారు. రాజాలు బాలకృష్ణకు మంచి మాంసాహార భోజనాన్ని రాత్రి విందులో వడ్డించారు.



నెల్లూరు నర్తకి సెంటర్‌లో కిరీటధారియై ప్రసంగిస్తున్న బాలకృష్ణ

### మాటలందుకోను తడబడిన బాలయ్య!

తొలిరోజు బాలకృష్ణ ప్రసంగించిన అన్ని రోడ్‌షోలలోనూ మాట్లాడను తడబడ్డారు. కొన్నిసార్లు ఆయన ఏం మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. కానీ ఆయన్ను చూడను వచ్చిన ప్రజలు ఈ విషయాలను అసలు పట్టించుకోలేదు. బాలకృష్ణకు ఎప్పటికప్పుడు విషయాలు చెప్పను నెల్లూరు నేతలు ఎవరూ చొరవ చూపలేకపోయారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర రథం మీద వున్నా ఆయనకు స్థానిక సమస్యలు చెప్పి మాట్లడించలేకపోయారు.

### రెండవరోజు విజయవంతం!

8వ తేది రాత్రి బసచేసిన రాజభవనం నుంచి బయటకు వచ్చిన బాలకృష్ణ, వెంకటగిరి బంగారుపేటలో మాట్లాడారు. కార్యకర్తల కోరిక మేరకు మీసాలు తిప్పి, తొడకొట్టారు. చేనేత కార్మికులు అధికంగా వుండే వెంకటగిరి బంగారుపేటలో వారిని ఆకట్టుకొనేలా ప్రసంగించారు. అన్నివిధాలా చితికిపోయిన చేనేతలను ఆదుకొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుందని, అధికారంలోకి రాగానే పలు పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. చేనేత కార్మికులందరికీ 10 పైసలకే రుణాలు అందిస్తామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మగ్గాలకు ఉచిత విద్యుత్ అందజేస్తాం, వస్త్రాల కొనుగోలుకు కేంద్రాల ఏర్పాటు. తరువాయి 14వ పేజీలో

# ఆదర్శ గృహిణి శ్రీమతి మేకల పార్వతి!


భర్తతో కల్సి ఇంటింటా ప్రచారంలో మేకల పార్వతి.

ప్రతి మగవాడి విజయం వెనుక ఒక మహిళ పాత్ర ప్రధానంగా వుంటుందని పలుసార్లు, పలువురు చాటిచెప్పారు. ముఖ్యంగా రాజకీయాలలో వుండే వారికి వారి భార్యల సహకారం ఎక్కువగా వుంటుంది. అందుకే కార్యేషు మంత్రి, కరణేషు దాసి, భోజ్యేషు మాతా... అని స్త్రీని కొనియాడారు. దానికి సరైన ఉదాహరణ మేకల పార్వతి. నెల్లూరు 23వ డివిజన్ కార్పొరేటరైన మేకల నరేంద్రరెడ్డి సహధర్మచారిణి అయిన పార్వతి అన్ని సమయాలలో ప్రజలకు సేవచేయడంతోపాటు తన భర్తకు అండదండలు అందిస్తూ, అటు కుటుంబాన్ని, ఇటు డివిజన్‌లోని ప్రజాసమస్యల పరిష్కారానికి భర్తతో సమానంగా కృషిచేసిన ఆదర్శ మహిళ శ్రీమతి పార్వతి. ప్రకాశం జిల్లా వేటపాళెం ఆమె స్వగ్రామం. రొండా వెంకటరెడ్డి, జయలక్ష్మిల సంతానమైన పార్వతికి ఇద్దరు సోదరులు. 1989లో నరేంద్రరెడ్డితో వివాహం జరిగిన నాటి నుంచి నెల్లూరు కోడలుగా వచ్చింది. వీరికి మనోజ్, బిందు సంతానం. పార్వతి పెద్దనాన్న రొండా నారపరెడ్డి మాజీ మంత్రి కావడంతో ఆమెకు చిన్ననాటి నుంచే రాజకీయ అవగాహన, ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథం కల్గివుండేది. మాజీ శాసనసభ్యుడు, తమ కుటుంబానికి దగ్గర వాడైన సి.వి.శేషారెడ్డి ఎన్నికలలో పోటీచేసినపుడు ఆయన గెలుపు కోసం నియోజకవర్గంలో ఆయన భార్యతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించింది. కిలారి వనజాక్షి కౌన్సిలర్‌గా పోటీచేసినప్పుడు ఆమె వెంట విస్తృతంగా ప్రచార బాధ్యతలు నిర్వర్తించిన పార్వతి 2005 సంవత్సరంలో నరేంద్ర స్వతంత్ర అభ్యర్థిగా కార్పొరేటర్‌గా పోటీచేసినప్పుడు ఆయన గెలుపుకోసం ప్రచార బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని డివిజన్ మొత్తం పర్యటించి, ముఖ్యంగా మహిళా ఓటర్లను తన కలివిడితనంతో ఆకట్టుకొని భర్తకు విజయాన్ని సాధించి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించింది. నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కల్గివుంటూ, వారికి ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి, అపరాత్రి అని చూడకుండా ముందుండి వారికి వెన్నుదన్నుగా నిలచి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నది. డివిజన్‌లోని పేదలకు వృద్ధాప్య పింఛన్లు, వికలాంగులకు, వితంతులకు పింఛన్లు, ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు, అర్హులకు అందేలా భర్త నరేంద్రరెడ్డితో కలసి తనవంతు కృషి చేసి ప్రజల మనసులలో పార్వతమ్మగా గుర్తింపు పొందింది. అలాంటి పార్వతి ఆకస్మిక మరణాన్ని కుటుంబ సభ్యులతోపాటు డివిజన్ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆమె ఆత్మకు భగవంతుడు చిరశాంతిని ప్రసాదించాలని కోరుకొంటున్నారు.

## ఉత్తర క్రియలు



శ్రీమతి **మేకల పార్వతి**

మా ఉన్నతికి అహరహం శ్రమించిన మా ఇంటి దీపం, మానవత్వానికి ప్రతిరూపమై అందరినోట అన్నపూర్ణగా పిలువబడిన నా భార్య శ్రీమతి **మేకల పార్వతి** తేది 04-03-2009 నాడు స్వర్గస్తురాలైనది. ఆమె ఆత్మకుశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు** :- తేది 18-03-2009 బుధవారం నాడు నెల్లూరు బి.వి.నగర్, NGO కాలనీలోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో

కుమారుడు - **మనోజ్‌కుమార్‌రెడ్డి**
కుమార్తె - **బిందురెడ్డి**

అత్త - **మేకల సులోచనమ్మ**
మేనల్లుడు - **శివజయంత్‌రెడ్డి**

భర్త - **మేకల నరేంద్రరెడ్డి**
కార్పొరేటర్, 3వ డివిజన్ ఛైర్మన్, నెల్లూరు.
ఫోన్ : 9490292929


అవినీతి నేతల గుండెల్లో సింహనాదం... అరాచకశక్తుల పీచమణిచే సమరసింహం
తెలుగు యువతకు ఆశాదీపం... ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం
కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై తిరగబడ్డ తెలుగుబిడ్డ... యువరత్న
శ్రీ నందమూరి బాలకృష్ణ గారు
మార్చి 8,9,10,11,12వ తేదిలలో
శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లాలో పర్యటించిన శుభసందర్భంగా
రోడ్‌షోలలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు
నందమూరి అభిమానులు మరియు ప్రజలకు
మా హృదయపూర్వక కృతజ్ఞతలు
పలగాటి శ్రీనివాసులురెడ్డి
రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి
బీద గిరిధర్
జడ్పీటీసీ, అల్లూరు
10వ తేది కావలి నియోజకవర్గంలోని దగదర్తి, అల్లూరు, బోగోలు, కావలి లలో జరిగిన బాలయ్య రోడ్‌షోలు,
బహిరంగసభలకు వేలాదిగా తరలివచ్చిన నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు మరియు
ప్రజలకు మా హృదయపూర్వక ధన్యవాదములు
తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు

# ద్వితీయ వర్ధంతి




శ్రీ వ్యయనామ సంవత్సర ఫాల్గుణమాస బహుళపక్ష సప్తమి తిథియుక్త
మరణం
11-03-2007

శ్రీ సర్వధారి నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళపక్ష సప్తమి తిథియుక్త
ద్వితీయ సంవత్సరీకము
18-03-2009

జననం : 06-12-1951

## కీ॥శే॥ చిట్టమూరు విజయ కుమార్ రెడ్డి

చీఫ్ ఇంజనీరు, తెలుగుగంగ ప్రాజెక్ట్, శ్రీకాళహస్తి

నైనం చిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః!
నచ్చైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుతః!!

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు, మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరచుకుంటాం.
దివి నుంచి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ...
మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

అనుజుని కుటుంబ సభ్యులు

**చిట్టమూరు వాసుదేవరెడ్డి**

**చిట్టమూరు మహతి**

**చిట్టమూరు మహర్షిరెడ్డి**

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.